ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 23 మార్చి, 2025 | పేజీలు : 06




## ప్రపంచ సుందరీమణులకు బుద్ధవనంలో ఏర్పాట్లు

# ఎల్‌ఆర్‌ఎస్‌తో ప్రభుత్వ ఖజానాకు కాసుల పంట

### జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.12కోట్లకు పైగా ఆదాయం

### 25శాతం రాయితీతో ప్లాట్ల క్రమబద్ధీకరణకు బారులు




**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** ఎల్‌ఆర్‌ఎస్ 2020 స్కీంకు ప్రభుత్వం 25శాతం రాయితీ కల్పించడంతో ప్రభుత్వ ఖజానాకు కాసుల పంట పండుతుంది. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వానికి ఇప్పటి వరకు రూ. 12కోట్లకు పైనే ఆదాయం సమకూరింది. ఫిబ్రవరి 26 నుండి మార్చి 31వరకు 2020లో సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో ప్రభుత్వ అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి వెంటనే ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ సదవకాశాన్ని ప్రవేశ పెట్టింది. దీంతో తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం స్థిరాస్తిదారులు మున్సిపల్, గ్రామ పంచాయతీలకు బారులు తీరుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాయమాటలతో ప్రభుత్వ అనుమతి లేనని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి వాటిని క్రమబద్ధీకరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చక్కటి అవకాశం కల్పించింది. 2020లోపు ప్లాట్లు కొనుగోలు చేసి ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఫీజులో కూడా 25శాతం రాయితీ కల్పిస్తూ ఫిబ్రవరి 26న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా మున్సిపాలిటిలతో పాటు గ్రామ పంచాయతీల పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ కోసం 58,990 మంది దరఖాస్తులు ఉండగా శుక్రవారం వరకు 2569 మంది స్థిరాస్తిదారులు ప్రభుత్వం కల్పించిన ఫోన్ పే యాప్ ద్వారా రూ. 12కోట్లకు పైగా ఫీజు చెల్లించారు. ఇందులో 1853 మందికి ప్రొసిడింగ్‌లను అధికారులు అందజేశారు. ఇంకా దరఖాస్తులు 56421 పెండింగ్‌లో ఉన్నాయని దరఖాస్తుదారులు ఈనెల 31వరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌తో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులు కోరుతున్నారు. ప్రజలకు చేరేలా ప్రచారాన్ని కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు.

అనుమతులు లేని ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం 25శాతం రాయితీ కల్పించడంలో స్థిరాస్తిదారులు మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్యాలయాలకు బారులు తీరుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు నెల 31తో ముగియనుండడంతో కేవలం తొమ్మిది రోజులు మాత్రమే ఉంది. అధికారులు తమ కార్యాలయాలకు రాకముందే స్థిరాస్తిదారులు తమ భూరిజిస్ట్రేషన్ పత్రాలు, ఎల్‌ఆర్‌ఎస్ కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న వివరాలను తీసుకొని వస్తున్న పరిస్థితి. దీనిపై ప్రజల నుండి వస్తున్న స్పందనను చూసి అధికారులు సెలవుదినాలతో పాటు విధుల నిర్వహణ సమయం ముగిసిన తరువాత కూడా రాత్రి పొద్దుపోయ్యేంత వరకు కార్యాలయాల్లోనే అందుబాటులో ఉంటున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వం ఇచ్చిన యాప్ (సైట్) ఓపెన్ కాకపోవడంతో అధికారులు, స్థిరాస్తిదారులు కాస్త ఇబ్బందులు పడుతున్నారు. ఏదిఏమైన ప్రభుత్వం ప్లాట్ల క్రమబద్ధీకరణకు తీసుకవచ్చిన 25శాతం రాయితీతో ప్రభుత్వ ఖజానాకు కాసుల పంట పండుతుంది.

# అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

### అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం : ఎఐఎస్‌ఎఫ్




**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** ఎఐఎస్‌ఎఫ్ ఎలాంటి కార్యక్రమాలు, పిలుపులు లేకున్నా అరెస్టులను ఏఐఎస్‌ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్‌ఎఫ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలో ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి నుండి ఎట్లాంటి కార్యక్రమం పిలుపులేకున్నా జిల్లా వ్యాప్తంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి శాంతి కుమార్ (అడ్డ గూడూరు)లో, జిల్లా సహాయ కార్యదర్శి లోకేష్(ఆత్మకూరు ఎం)లో వలిగొండ, ఆలేర్, మోత్కూరు మండలలో మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాయకులను అర్ధరాత్రి ఇళ్లల్లో చొరబడి అరెస్టు చేయడం అప్రజస్వామికం అన్నాను. ఈ అరెస్టును ఏఐఎస్‌ఎఫ్ యాదాద్రి జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎలాంటి పిలుపులు కార్యక్రమాలు లేనప్పుడు సమాచార లోపంతో అక్రమ అరెస్టులు చేయడం చాలా దుర్మార్గం అని దీనివల్ల వ్యక్తుల వ్యక్తిగత పనులు, సంఘ కార్యక్రమాలు, అడ్డుకున్నట్లే ఇది ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంఘనేనని భవిష్యత్తులో ఇలా జరగకుండా చూడాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి ప్రైవేట్, కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తుందని అన్నారు. ఇదేవిధంగా అరెస్టులపర్వం కొనసాగిస్తే గత ప్రభుత్వానికి ఏ గది పట్టిందో భవిష్యత్తులో మీకు అదే గతి పడుతుందని, విద్యారంగ సమస్యల పరిష్కరించి విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని పేర్కొన్నారు. అరెస్టు చేసిన నాయకులను బెషరతుగా విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ యాదాద్రి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ డిమాండ్ చేశారు.




## ఎకరాకు రూ.30 వేల నష్ట పరిహారం

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ఎండిపోయిన పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు నష్ట పరిహారం చెల్లించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన శనివారం మోటకొండూరు మండలంలోని కాటేపల్లిలో సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మోటకొండూరు మండల సమితి సమావేశం కామ్రేడ్ మచ్చ సూర్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలులో సిపిఐ పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి గాదగాని మాణిక్యం, సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు పసుపుల నర్సింహా, మంచాల రాధమ్మ, పైల్ల రాం రెడ్డి, శనిగల భాగ్యమ్మ, బొంగు బిక్షం, నల్ల రాములు, యువజన సంగం నాయకులు బోలగాని అశోక్, బీరకాయల మధు, మచ్చ సూర్యనారాయణ, బుడిగం సుదర్శన్, మంచాల పద్మ పాల్గొన్నారు.

## ధరణిలో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు

### తహసీల్దార్ కార్యాలయం కలెక్టర్ తనిఖీ



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట తాహశీల్దార్ కార్యాలయాని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాయబ్ తాహశీల్దార్, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి పై సమావేశం నిర్వహించారు. ధరణిలో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమయపాలన పాటించని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిజిస్టేషన్‌కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్‌లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కోర్ట్ రిజిస్టర్‌ని పరిశీలించారు. కుల ధ్రువీకరణ , ఇతర సేవలను వెంటనే పరిష్కరించాలని, కళ్యాణ లక్ష్మి , షాదీముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

## చిన్నారులకు మద్యం, పొగాకు ఉత్పత్తులు విక్రయించొద్దు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** చిన్నారులకు మద్యం, పొగాకు ఉత్పత్తులను ఎవరు అమ్మవద్దని ఇది చట్టరీత్య నేరమని జిల్లా ఎస్‌పి కె నర్సింహ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, దూమపానం నిషేదమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తప్పవన్నారు. అలాగే ప్రభుత్వం గుట్కాను నిషేదించిందని, అనేక మంది మైనర్లు దీనికి బానిసలు కావడంతో వ్యాపారులు అక్రమ మార్గంలో అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారని చెప్పారు. రోడ్లపై వీటిని తాగి న్యూసెన్స్ చేస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు.



## ఆర్థికసాయం

**ప్రజాపక్షం/చివ్వెంల:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాల్యమిత్రుడు కుటుంబానికి మిగత మిత్రులు మేమున్నామంటూ శనివారం ముందుకు వచ్చి రూ. 30వేల ఆర్థికసాయం అందించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కుడకుడ గ్రామ పంచాయతీ ఆవాసం కోమటికుంటకు చెందిన పిట్టల యుగేందర్ ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అతని కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడంతో అతనితో పాటు 2021/22 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మిత్రులు ఈ ఆర్థికసాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి, గంగరబోయిన యుగేందర్, నాగరాజు, హరి, కృష్ణ, శంకరాచారి, లక్ష్మణ్, సతీష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, షూ, టై బెల్ట్‌ల పంపిణీ



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** దాసాయిగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం సువెన్ ఫార్మసూటికల్స్ సహకారంతో 40 మంది విద్యార్థులకు నోటు బుక్స్, షూ, టై బెల్ట్‌లు ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సువెన్ ఫార్మసూటికల్స్ యాజమాన్యం విద్యాభివృద్ధి కోసం చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమమంలో అసోసియేట్ వైస్ చైర్మన్ రమేష్ బాబు, హెచ్ఆర్ హెడ్ వెంకటరమణ, మేనేజర్ సైదులు, కాంగ్రెస్ నాయకులు సునీల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన ఓరిగంటి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న సామజిక వేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్ మృతుడు కుటుంబం ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వరిగంటి రమేష్ గౌడ్, టిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజు, రాంపల్లి మల్లేష్, వరివంటి కృష్ణ, ఓరిగంటి నాగరాజు, కృష్ణ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/మునగాల:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని తహసిల్దార్ ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ, విధి విధానాలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వానాకాలంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మార్పులు చేర్పులు ఏమైనా ఉన్నా సోమవారం వరకు తుది జాబితా చేయాలని, వరి కోతలు ఇప్పటికే ప్రారంభమైనందున వేగవంతంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది ఎళ్లవేళలా అందుబాటులో ఉండాలని, రైతులు నాణ్యత ప్రమాణాలు, తేమశాతం అవగాహన కల్పించి తేమ వచ్చిన వెంటనే కాంటాలు వేయించి మిల్లులకు పంపించాలని కోరారు. రైతు వివరాలు ట్యాబ్‌లో నమోదు చేసి రైతులకు త్వరగా మద్దతు ధరతో పాటు బోనస్ కూడా వచ్చేలా సెంటర్ నిర్వహకులు కృషి చేయాలన్నారు. మునగాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అందరు కలిసి విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధికారి రమేష్ దీన్‌దయాల్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, మండల వ్యవసాయాధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు రేష్మా, భవాని, నాగు, సహకార సంఘాల సిఇవోలు బసవయ్య, సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌డిఆర్ హయాంలోనే వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద మార్కెట్‌గా పేరొందిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి హాయాంలోనే ఎంతో అభివృద్ధి చెందిందని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. శనివారం నూతన వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయాన్ని వారు దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటు మార్కెట్ డైరెక్టర్లు కూడా ఉన్నారు. వీరందరిని కమీషన్‌దారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి దూరంగా నూతన వ్యవసాయ మార్కెట్‌ను నిర్మించి రైతుల ఇబ్బందులను గత కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిందన్నారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు తీరి రైతులు ప్రశాంతంగా వారు పండించిన ధాన్యంను అమ్ముకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ, కార్యదర్శి మిర్యాల కొండల్ రావు పాల్గొన్నారు.

## 'ఒకే దేశం -ఒకే ఎన్నిక' మండల కమిటీ సమావేశం



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : ఒకే దేశం, ఒకే ఎన్నిక భాజపా మండల కమిటీ సమావేశం మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జెమిలి ఎలక్షన్‌తో దేశం మరింత అభివృద్ధి పదంలో ముందుకు వెళుతుందని బిజెపి జిల్లా కార్యదర్శి వేముల నరేష్ అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక నిర్వహించాలని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పంతో ఉన్నారని, ఇట్టి విషయమై దేశం మొత్తం చర్చ జరగాలని సమావేశాలను నిర్వహించాలని, ప్రతి బూత్ లో ఒక దేశం ఒకే ఎన్నిక పై అన్ని వర్గాల ప్రజలతో చర్చించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్, ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ ఆకుల సైదులు, కో కన్వీనర్ భీమారం కనకయ్య, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, మాజీ మండలాధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శిలు జక్కుల వెంకటేష్ పాల్గొన్నారు.

## 'పిఎం కుసుమ్' పథకాన్ని రైతులు సద్వినియోగం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ప్రధానమంత్రి ఉర్జా సురక్షా ఉత్తాన్ మహాభియాన్ (పిఎం కుసుమ్) యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం టిజిఎస్ పిడిఎస్ఎల్ సర్కిల్ కార్యాలయంలో పథకంపై అవగాహన కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో కలిసి నిర్వహించారు. తెలంగాణలో రైతులకు స్వచ్ఛమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ప్రభుత్వం సౌరశక్తి ఆధారిత సాగు పంపులు, గ్రిడ్ కనెక్టెడ్ సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. పిఎం కుసుమ్ ఎకాంపొనెంట్ ద్వారా 500కిలోవాట్ల నుంచి రెండు మెగావాట్ల సామర్థ్యంతో గ్రిడ్ కనెక్టెడ్ విద్యుత్ ప్లాంట్ వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. దీని కోసం రూ. 3కోట్ల వరకు ఖర్చు అవుతుందని దీనిలో 70శాతం వరకు బ్యాంక్ లోను ఇవ్వడం జరుగుతుందని, 30శాతం రైతులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రైతులు, రైతు సంఘాలు, సహాయక సంఘాలు, పంచాయతీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు జిల్లాలో 286 రిజిస్ట్రేషన్ వచ్చాయని సోలార్ పవర్ జనరేటర్స్ నుండి యూనిట్‌కి 3.11 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని, ఒక్కసారి అగ్రిమెంట్ చేసుకుంటే 25 సంవత్సరాలు డబ్బు చెల్లిస్తుందని వివరించారు. ట్రాన్స్ కో ఎస్ఈ ఫ్రాంక్లిన్, డిఈ టెక్నికల్ ధాలినాయుడు, డిఈ ఆపరేషన్ శ్రీనివాస్, ఎల్‌డిఎం బాపుజీ, టిజిఆర్ ఈడి సిఓ విక్రం పాల్గొన్నారు.



## పేద ముస్లిం మహిళలకు చీరెలు పంపిణీ

**ప్రజాపక్షం/కోదాడ:** రంజాన్ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని కాకతీయ కమ్మ సంఘ అధ్యక్షులు ఏర్నేని బాబు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో పేద ముస్లీం మహిళలకు సంఘ సభ్యులు, దాతలు నలజాత శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావులతో కలిసి ఉచితంగా 100 మందికి చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే నేడు పేద ముస్లీం మహిళలకు చీరెలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైటింగ్ ప్రసాద్, పోటు కోటేశ్వరరావు, సాతులూరి హనుమంతరావు, సాదినేని అప్పారావు, సామినేని శ్రీనివాసరావు, కుమార్ సుల్తానా, గౌసియాబేగం పాల్గొన్నారు.

## 25న జిపి కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/మునగాల:** ఈనెల 25న హైద్రాబాద్‌లోని ఇందిర పార్కు వద్ద గ్రామ పంచాయతీ కార్మికుల మహాధర్నాకు జిపి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బచ్చలకూర స్వరాజ్యం పిలుపునిచ్చారు. శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష దీన్‌దయాల్‌కు గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నాకు వెళ్లుటకు అనుమతి కోసం దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ సమావేశం జరుగుతున్న సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వేతనాలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇవ్వాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరిలన్నింటిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, ఎల్. నాగార్జున, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నడుచుకోవాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** త్వరలో ప్రారంభం కానున్న ధాన్యపు కొనుగోలు కేంద్రాల వద్ద కలెక్టర్ ఆదేశాల ప్రకారం రైతులు నడుచుకోవాలని నియమావళిని పాటించాలని పోచంపల్లి పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి రైతులను కోరారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రం వద్ద శనివారం ఏర్పాటుచేసిన అర్ధవార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనల మేరకు రైతులు కోరిన విధంగా ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా రైతులకు మేలు జరిగేలా వ్యవహరిస్తామని సమస్యలు తలెత్తకుండా కలెక్టర్ ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిల సూచనల మేరకు నడుచుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, డైరెక్టర్స్, రైతులు సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సామూహిక శ్రీఅనగాష్టమి వ్రతాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని రైల్వే కాలనీ శ్రీసాయి దత్త ఆశ్రమంలో శనివారం సామూహిక అనగాష్టమి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున దత్తాత్రేయ అభిషేకం అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అనగాష్టమి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, విక్రమ్, వాసు, అంజి బాబు, పద్మ, భాగ్యలక్ష్మీ, సీత, శారద, కల్యాణి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## సంత వేలానికి దరఖాస్తు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే సంత వేలంలో పాల్గొనదానికి ఈనెల 26 వరకు పాల్గొనాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని గ్రామ ప్రత్యేకాధికారి రాములు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉచిత టైలరింగ్ శిక్షణ



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రం యాదగిరిగుట్ట మండలంలో మర్రిగూడ గ్రామంలో టైలరింగ్ శిక్షణ కేంద్రం ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల మమత, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు రాజయ్య, చెక్క వెంకటేష్, యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మర్రిగూడెం గ్రామ శాఖ కార్యదర్శి బోదస్వామి, గడ్డం లక్ష్మ య్య, కిష్టమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ నాంపల్లి:** మండలంలోని వివిధ గ్రామాలలో వివాహాలు జరిగిన యువతుల తల్లిదండ్రులకు ప్రభుత్వం నుండి మంజూరైన 86 కళ్యాణ లక్ష్మి చెక్కులను తహసిల్దార్ గుగులోతు దేవా సింగ్ లబ్ధిదారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అనేక పథకాల ద్వారా ప్రయోజనం చేయకూర్చుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ వీటిని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, ఏరెడ్ల నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సయ్యద్ గఫార్, పానగంటి వెంకటయ్య, అంగిరేకుల పాండు, నక్క మురళి, గాదపాక నాగరాజు, కామిశెట్టి నాగరాజు పాల్గొన్నారు.



# భూగర్భ జలాల సంరక్షణపై అవగాహన

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** ప్రపంచ నీటి దినోత్సవము సందర్భముగా భూగర్భ జలాల సంరక్షణ వినియోగంపై జిల్లా భూగర్భజలశాఖ, ప్రతిభ రూరల్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. శనివారం మండ లం లోని నెమ్మాని గ్రామ రైతు వేదికలో నిర్వహించిన సదస్సుకు జిల్లా భూగర్భజలశాఖ అధికారి కె. రేవతి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటిని ఏ విధముగా భూమిలోకి ఇంకింపచేసి భావితరాలకు నీటి ఎద్దడి లేకుండా ఉంచాలని వివరించారు. అదే విధముగా బోరు బావులు నిర్మించుకోదలచిన వారు భూగర్భజల శాఖను సంప్రదిస్తే బోరెవెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లా ఉద్యానశాఖాధికారి ఆరు తడి పంటలు, బిందు,




తుంపర సేద్యం వలన లాభాల గురించి తెలియచేప్పారు. ఆదర్శ రైతులు కె. జనార్ధన రెడ్డి,కె. సత్తి రెడ్డి,మురళి, హెరిటేజ్ కంపెని ప్లాంట్ హెడ్ నీటి వినియోగంలో వారి ఉపయోగిస్తున్న మెళుకువలకు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల స్పషల్ ఆఫీసర్ చరిత రెడ్డి, జిల్లా ఉద్యానశాఖాధికారి అనంతరెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వర రావు, ఎంపిడి ఓ ఉమేష్ కుమార్,అగ్రికల్చరల్ ఆఫీసర్ గౌతమ్,హార్టికల్చర్ ఆఫీసర్ శ్వేత,మానస పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికితీసేందుకే 'టాలెంట్ ఉత్సవ్'

**ప్రజాపక్షం/సూర్యాపేట:** విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకే సిటి ఎలైట్ హైస్కూల్ టాలెంట్ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆర్ ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిటి టాలెంట్ ఎలైట్ పాఠశాల మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని, దాన్ని బయట వెలికి తీసేందుకు సరైన వేదిక ఉండదని అలాంటి వేదికలను టాలెంట్ ఉత్సవ్ పేరుతో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థులు నాటికలు, సాంస్కృతిక నృత్యాలు,



మిమిక్రీలు, సంగీత వాయిద్యాల ప్లేయింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్, సిటి హైస్కూల్ ప్రిన్సిపల్ మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిపిసిసి ఎస్‌సిసెల్ రాష్ట్ర కన్వీనర్‌గా పరశురాములు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్‌సి సెల్ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన పాలడుగు పరశురాములును నియమిస్తూ టిపిసిసి ఎస్‌సి సెల్ చైర్మన్ నగరిగారి ప్రీత్ శనివారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాలడుగు పరశురాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత కొన్నెళ్లుగా తాను చేస్తున్న సేవలకు నేడు తగిన గుర్తింపు దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తానన్నారు. ఎస్‌సిల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్‌లు పార్టీ కోసం కష్టపడ్డ వారికే తగిన గుర్తింపు దక్కుతుందని వారు చెప్పిన మాటలు నేడు తన నియామకంతో స్పష్టమయ్యాయని చెప్పారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధిశాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమర్థ సేవలే టోల్‌ప్లాజా లక్ష్యం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** శీఘ్ర స్పందన సమర్థ సేవలే టోల్ ప్లాజా లక్ష్మని హెచ్‌ఎల్‌ఎల్ నటరాజను అన్నారు. శనివారం మండలంలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద నేషనల్ హైవే ఆఫ్ అథారిటీ ఇండియా హెచ్‌ఎల్ లైఫ్ కేర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే




స్పందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని అదే విధంగా ప్రమాద స్థాయిలను తగ్గించడానికి సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. ప్రాథమిక వైద్య సహాయము సిపిఆర్ వంటి కీలకమైన సేవలు అందించాలని జాతీయ రహదారి పై ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం టోల్ ప్లాజా ఆవరణలో మొక్కలు నాటారు. టోల్ ప్లాజా హెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఇది మాట్లాడుతూ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓయు శ్రీరామ్ శ్రీనివాస్ టోల్ మేనేజర్ సుధీర్, రాకేష్ గౌడ్ పాల్గొన్నారు.



## చండూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/చండూరు:** రెవిన్యూ డివిజన్ కేంద్రమైన చండూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం చండూరు ప్రాంత న్యాయవాదులు నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. నాగరాజు కు వినతి పత్రం అందజేయడం జరిగింది. గత 20 ఏళ్ల క్రితం చండూరుకు కోర్టు మంజూరైనప్పటికి నేటికి ఏర్పాటు కాలేదని , నాంపల్లి ,మర్రిగూడెం మండలాలకు చెందిన ప్రజలు దేవరకొండ వరకు గట్టుప్పల, మునుగోడు , చండూరు ప్రజలు నల్లగొండ వరకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుర్రం వెంకటరెడ్డి, దోటే నర్సాజీ, అయితగోని లాల్‌బహదూర్ గౌడ్, బొమ్మరబోయిన వెంకన్న , భువనగిరి రవి, ఆవుల ప్రేమ్ సుందర్, గంజి వెంకటేశ్వర్లు, ఏలే గీత, బరిగెల నగేష్, మోర ప్రవీణ్ కుమార్, రమేష్, బొబ్బల స్వామినాథ , బరిగెల వెంకటేష్ ,రవి, ఏల వెంకటేశ్వర్లు, భావన ఋషి,మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసమాజ్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడుగా శంకర్



**ప్రజాపక్షం/చండూరు:** ధర్మ సమాజ్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడుగా తాస్కానిగూడెం కు చెందిన ఇరిగి శంకర్ నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి బరిగెల దుర్గా ప్రసాద్ చేతుల మీదుగా తమ నియామక పత్రం అందజేశారు. డిఎస్‌పి మండల ప్రధాన కార్యదర్శిగా దామెర శ్రీశైలం , ఉపాధ్యక్షులుగా పొట్టిపాక సుమన్, కార్యదర్శులుగా ఋషిపాక రాజేష్, కురుపాటి ప్రశాంత్ , మండల కార్యవర్గ సభ్యులుగా రాజ్ కుమార్, హేమంత్ ,శంకర్ , ప్రశాంత్ లను నియమించడం జరిగింది. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే ఎంఎల్ఏ ఆశయం

**ప్రజాపక్షం/చండూరు:** మునుగోడు నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశయం అని కాంగ్రెస్ పార్టీ చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. ఫిబ్రవరి 23వ తేదీన చండూరు మున్సిపాలిటీకి చెందిన ప్రజలు కంటి చూపు సమస్యతో బాధపడుతూ మునుగోడులోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు చేయించుకోగా కొందరికి కంటి ఆపరేషన్ ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కోడి గిరిబాబు, కలిమికొండ జనార్ధన్ , నల్లగంటి మల్లేశం , కారింగు రాంమూర్తి, గండూరి జనార్ధన్ , భూతరాజు దశరథ, కల్లెట్ల మారయ్య, మాస కృష్ణ , ఇరిగి వెంకటేశం , ఇరిగి చరణ్, ఇరిగి శంకర్ , నల్ల సత్యానారాయణ, జూలూరు వెంకటేశం, రాజేంద్రప్రసాద్, జవిద్,ఖలీల్ , ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ‘ఒకే దేశం ఒకే ఎన్నిక’ బిజెపి సిద్ధాంతం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఒకే దేశం ఒకే ఎన్నిక బిజెపి పార్టీ ప్రభుత్వ సిద్ధాంతమని ఆ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి పునరుద్ఘాటించారు. భూదాన్ పోచంపల్లి మున్సిపల్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యి పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ నోముల గణేష్, కో కన్వీనర్ గంజి బసవలింగం, టౌన్ అధ్యక్షులు సాహేష్, మండల అధ్యక్షులు రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు చొక్కా రెడ్డి, జిల్లా ఎస్సి మోర్చా ఉపాధ్యక్షులు చెరుకు వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో వికలాంగుల ఆర్థిక పునరావాస పథక ఇంటర్వ్యూ



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి వికలాంగుల ఆర్థిక పునరావాస పథకంపై ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి వికలాంగుల పునరావాస పథకం కింద రూ.50 వేలు, ఒక్క యూనిట్‌కు 31 మంది వికలాంగులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. శనివారం 20 మంది ఇంటర్వ్యూకు హాజరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వరాజ్యం, ఏపిఎం యాదగిరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నజీమునిస, సూపర్వైజర్లు రమణకుమారి, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/చండూరు:** నేడు చింతపల్లి మండల కేంద్రంలోని జి.పి.రెడ్డి గార్డెన్‌లో జరుగు జిల్లా రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలని చండూరు మండల రైతుసంఘం అధ్యక్షకార్యదర్శులు బోడ్డు వెంకటేశ్వర్లు ,బండమీది వెంకన్నలు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభకు రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ , ఎంఎల్సి ,సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం హాజరుకావడం జరుగుతుందని తెలిపారు. చండూరు మండల రైతులు ఈ మహాసభకు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## రూ.68 కోట్ల బడ్జెట్‌తో గీత కార్మికుల సంక్షేమం ఎలా?



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025/26 బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 68 కోట్లు, మాత్రమే ప్రకటించారు. వీటితో గీత కార్మికుల అభివృద్ధి వారి సంక్షేమం ఎలా జరుగుతుందని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు అన్నారు. మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి విచ్చేసిన జయరాములు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల సేఫ్టీ కిట్టుల కోసమే రెండు వందల కోట్లు కావాల్సి ఉంది. బడ్జెట్‌లో అధిక మొత్తంలో నిధులు కేటాయించకుండా వృత్తిదారులందరికీ ఎలా ఇస్తారు. ప్రమాదాలను ఎలా నివారిస్తారు అని ఆవేదన వ్యక్తం చేశారు. టాడి కార్పొరేషన్‌కు కనీసం 2000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం, మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ, మండల అధ్యక్షుడు రంగా సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు పంజాల నరసయ్య, సారా ఐలయ్య, జిల్లా నాయకులు తాళ్లపల్లి అంజయ్య పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(సిడిఎస్‌యు) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ అన్నారు. భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను మార్చి 23 నుండి 30 వరకు జరపాలని, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం దేశంలో ఉన్న విద్యార్థులు, యువకులు విప్లవ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా అధ్యక్షులు మారుజొడు సిద్దేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎలగందుల సిద్ధులు, ఆర్.ఉదయ్ పాల్గొన్నారు

## ప్రజాసమస్యల పరిష్కారానికై ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా




**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పబ్బం గడుపుతున్న ప్రభుత్వంపై నిరసనగా ఈనెల 28న తలపెట్టిన ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నాలు జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పోతరాజు జాంగిర్ మాట్లాడుతూ ప్రజలికిచ్చిన హామీల్లో ఉచిత బస్సు సౌకర్యం తప్ప, మిగతా గ్యారంటీలు అమలు చేయలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉన్నదని అన్నారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డమీద నరసింహ, తలారి మాతయ్య, తూటి వెంకటేశం, ఆవుల కలమ్మ, గుండెబోయిన వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1న ఎఐవైఎఫ్ మండల మహాసభలు



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలంలోని దుప్పల్లి గ్రామంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ వలిగొండ 4వ మండల మహాసభల కరపత్రం ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని అనేకమైన గ్రామాలలో తాగునీటి సమస్యలతో ప్రజల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వలిగొండ నుండి తొర్రూరు వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో నాణ్యత నైపుణ్యత లేని విధంగా రోడ్డు పనులు జరుగుతున్నాయి. చాలా చోట్ల రోడ్డు బీటలు భారీ ఉన్నాయి. డ్రైనేజీ పూర్తిగా నీరు నిండి అనేక చోట్ల దుర్వాసన వస్తుంది. వర్షపు నీరు వెళ్లేచోట మోరీలు బీర్జీలు వెయ్యకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫుట్ పాతులపై వేసిన పెంకులు ఊడిపోవడమే కాకుండ మనుషులు నడుచుకుంటూ వెళ్లినా కూడా అవి పగిలిపోతున్నాయి. ఇలా నాణ్యతలేని క్వాలిటీ లేని వస్తువులని నిర్మాణంలో వినియోగిస్తున్నారు. రోడ్డు పనులు జరుగుతున్న సందర్భంగా ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులను పెట్టకుండా రోడ్డు పనులు చేస్తున్నారు. వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడవలసి వస్తున్నది. అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అయిన కాంట్రాక్టర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వెంటనే విడిబి కన్స్ట్రక్షన్ కంపెనీ పై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయి కుమార్, సిపిఐ శాఖ కార్యదర్శి కట్ల యాదగిరి, ఏఐవైఎఫ్ నాయకులు మారోజు నరసిమాచారి, మెట్టు లక్ష్మీ నారాయణ, మామిడికాయల నరేష్, రాపోలు పవన్, గుంటోజు నరసింహ చారి, మునుగోటి చంద్రం, నరేష్, రాము, లక్ష్మణ్ పాల్గొన్నారు.



## సిపిఐ సత్తన్న చిరస్మరణీయులు

**ప్రజాపక్షం/చిట్యాల:** కమ్యూనిష్టు సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి నిరంతరం ప్రజా ఉద్యమంలో ముందు నడిచిన గోనగోని సత్తన్న ప్రజల గుండెల్లో ఎప్పటికి చిరస్మరణీయంగా ఉంటారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొడిగె సైదులు అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్, సిపిఐ సీనియర్ నాయకులు సత్తన్న 25వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపం దగ్గర జ్యోతి ప్రజ్వలన చేసిన సిపిఐ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా, పార్టీ వ్యక్తిగా ఆయన గ్రామానికి అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు జిల్లా లక్ష్మయ్య, బొడిగె బక్కశెట్టి, ఏర్పుల రాములు, జిల్లా యాదయ్య, బొబ్బల శంకర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు గోపగోని సరస్వతి, శేఖర్, లింగస్వామి, వెంకటేశం, బొడిగె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** షెడ్యూల్డ్ కులాలకు వర్తించే అన్ని సౌకర్యాలను నాయీ బ్రాహ్మణులకు వర్తింపజేయాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చికిలంమెట్ల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయీల సమస్యలపై శనివారం స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి హితోధిక సేవలను అందిస్తున్న నాయీలకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. అర్హులైన వారందరికి 50 సంవత్సరాలకే ఆసరా ఫించన్లు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం చిట్యాల ప్రధాన కార్యదర్శి అమరోజు శ్రీరాములు, నాయకులు అమరోజు వెంకన్న, వావిళ్ళ కృష్ణయ్య, జంపాల వెంకన్న, చికిలంమెట్ల సత్తయ్య, పాపయ్య, చెన్నారపు నర్సింహ్మా, కృష్ణ, మహేష్, మధుసూదన్, సైదులు, మశ్చ్యగిరి, సురేష్ తదతరులు పాల్గొన్నారు.

## సిఐని మర్యాద పూర్వకంగా కలిసిన ఐఎన్‌టియుసి నేతలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ టూటౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన సోమ నరసయ్యను శనివారం ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రెసిడెంట్ అంబటి సోమన్న మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసుశాఖకు ఐఎన్‌టీయూసీ సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తెరగాలని అన్నారు. పోలీసుశాఖ సూచనలు తప్పనిసరిగా పాటిస్తామన్నారు. ఆయన వెంట నాయకులు టి.రాములు, పి.రాములు ఉన్నారు.





## ‘వన్ నేషన్ వన్’ ఎలక్షన్‌తో అనేక ప్రయోజనాలు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల స్థాయి కార్యాశాల యాదగిరిగుట్ట మండలం సైదాపురంలో మండల కన్వీనర్ శారాజి లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ చందా మహేందర్ గుప్తా పాల్గొని దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో భారతదేశానికి కలిగే ప్రయోజనాలను వివరించి ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంధమల్ల మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు దొంతు భరత్, మండల ప్రధాన కార్యదర్శి కర్రే శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ కోసం స్థలం పరిశీలన



**ప్రజాపక్షం/ నాంపల్లి:** మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సబ్ స్టేషన్ కొరకు స్థలాన్ని చండూరు ఆర్‌డిఓ శ్రీదేవి శనివారం పరిశీలించారు. ప్రభుత్వం నూతనంగా నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ మహమ్మదాపురానికి మంజూరు చేయడంతో విద్యుత్ శాఖకు స్థలాన్ని కేటాయించవలసి ఉండగా అదే గ్రామంలోని సర్వేనెంబర్ ఆరులో ప్రభుత్వ భూమిని పరిశీలించి ఎకరం స్థలాన్నిసబ్ స్టేషన్ అనువైనదిగా గుర్తించినట్లు తెలిపారు. దీనిపై పూర్తి నివేదికను అందించాలని తాసిల్దారును ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను పరిశీలించారు. ఆమె వెంట తాసిల్దార్ గుగులోతు దేవా సింగ్ తదితరులు ఉన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు మెలగాలి

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి** : భారత విద్యార్థి ఫడరేషన్ ఎస్ ఎఫ్ ఐ, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నార్కట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని పునస్కరించుకుని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ లు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 23సంవత్సరాల వయస్సులోనే చిరు నవ్వుతో ఉరి కంభం ఎక్కినా మహనీయులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అన్నారు. అలాంటి మహనీయుల చరిత్ర ను పాలకులు పాఠ్యాంశంలో లేకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ డివిజన్ కార్యదర్శి అమనగంటి గోపినాథ్,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్,నాయకులు కట్ట లింగ స్వామి,అల్లే పరమేష్, కొప్పు శ్రవణ్,అర్థం శ్రీను, అమనగంటి ఐలయ్య, దండు నాగరాజు అమనగంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లను బిసి ‘ఏ’లోకి మార్చాలి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ముదిరాజ్‌లను బిసిడి నుండి బిసి ఏ గ్రూపుకు మార్చాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలోని బిసి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసి కులాలలో ముదిరాజ్ కులస్తులు అత్యధిక జనాభా కలిగి ఉండి సరైన వృత్తిలో లేక మారుతున్న ప్రభుత్వాలలో గుర్తింపు పొందకుండా అన్ని విభాగాలలో బలహీనంగా మార్చబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకు మాత్రమే ఈ రాష్ట్రంలో ముదిరాజ్ కులాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశ బోయిన శంకర్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు పట్టణ శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గీతా గణేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ, మత్స్యకారుల జిల్లా అధ్యక్షులు చాగంటి రాములు ముదిరాజ్, నియోజకవర్గ అధ్యక్షులుగుడిసె పరుశురాములు ముదిరాజ్,తోట నాగరాజు ముదిరాజ్,కుంభం సైదులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** చండూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆ ప్రాంత న్యాయవాదులు నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు గారికి వినతి పత్రం అందజేయడం జరిగినది. గత 20 ఏళ్ల క్రితం చండూరుకు కోర్టు మంజూరైనప్పటికీ నేటికీ ఏర్పాటు కాలేదు. నాంపల్లి, మర్రిగూడ మండలాలకు చెందిన ప్రజలు దేవరకొండ వరకు, గట్టుప్పల, మునుగోడు, చండూరు ప్రజలు నల్గొండ వరకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో దూర భారం తప్పడం లేదు. నిజానికి కోర్టు ఏర్పాటుకు చండూరు అన్ని విధాల అనువుగా ఉంది. రెవిన్యూ డివిజన్ గా కూడా మారింది. చండూరు అన్ని విధాల అర్హతగా ఉన్నప్పటికీ దీనికంటే ముందు మరికొన్ని ప్రాంతాల్లో సైతం కోర్టులు ఏర్పాటయ్యాయి. ఇప్పటికైనా కోర్టు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుర్రం వెంకటరెడ్డి, దోలే నర్సాజి, అయితగోని లాల్ బహుదూర్ గౌడ్ , బొమ్మరబోయిన వెంకన్న, భువనగిరి రవి,ఆవుల ప్రేమ్ సుందర్, గంజి వెంకటేశ్వర్లు, ఏలే గీత, బరిగల నగేష్, మోర ప్రవీణ్ కుమార్, రమేష్, బొబ్బల స్వామినాథ, బరిగల వెంకటేష్, రవి, ఏల వెంకటేశ్వర్లు, భావన ఋషి, మట్టయ్య పాల్గొన్నారు.

## ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఫార్మా స్యుటికల్ కెమిస్ట్రీ కోర్సు పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి** : మండలంలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని సైన్స్ కాలేజీలో జిరిగిన డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఫార్మాసూటికల్ కెమిస్ట్రీలో రీసెంట్ అడ్వాన్స్ ఇన్ ఫార్మెట్రికల్ సెమినార్ లో భాగంగా ఎమ్మెస్సీ 5 ఇయర్స్ ఇంటిగ్రేటెడ్ ఫార్మా సిటికల్ కెమిస్ట్రీ కోర్సు పోస్టర్‌ను మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ప్రొఫసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సులర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ ఐపీసీ కోర్స్ తో ఎంతో భవిష్యత్తు, ఎన్నో ఉద్యోగ అవకాశాలు కలిగి ఉన్నాయని ఈ కోర్సు చదివిన పూర్వ విద్యార్థులందరూ ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని తెలిపారు". ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎన్ నాటకో మైలన్ కంపెనీ సంస్థ అదిపతులు, అధ్యాపకులు,డిన్ వసంత, డాక్టర్ రూప,డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ అన్నపూర్ణ డాక్టర్ రమేష్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు న్యాయ వ్యవస్థ అండ

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** మానసిక వికలాంగత్వం కలిగి ఉన్న వారికి న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సాయం అందిచ్చి వారి హక్కును న్యాయస్థానాల ద్వారా కాపాడుతామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జిల్లా జడ్జి ఎం నాగరాజు అన్నారు. శనివారం నల్లగొండలోని న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో మానసిక వికలాంగుల హక్కుల రక్షణ కొరకు జరిగిన ఒక రోజు శిక్షణ శిబిరాని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లతో ఏర్పడిన కమిటీ వీరి సమస్యలను గుర్తించి ఆయా సమస్యలు పరిష్కారానికి న్యాయ పరంగా కృషి చేస్తామని అన్నారు. సంస్థ కార్యదర్శి బండి దీప్తి అదృష్టం జరిగిన శిక్షణ శిబిరంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిరిగిరి వెంకటరెడ్డి,గిరి లింగయ్య గౌడ్,డిఫన్స్ న్యాయవాదులు నిమ్మల భీమార్జున్ రెడ్డి,మిర్యాల లెనిన్ బాబు,టీవీ ప్రసాద్ ,డాక్టర్ శివరామ కృష్ణ,న్యాయవాదులు ఏ వెంకటరెడ్డి,కె.వి.రామారావు,డి స్వామి దా,సైదులు తదితరులు పాల్గొన్నారు.





## పంపుసెట్ బిగింపు

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీలోని అంగడిపేట 5వార్డులో ఎండాకాలం నీటి ఎద్దడి వస్తుందని ముందుస్తు జాగ్రతతో ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కి సమాచారం ఇవ్వగానే వెంటనే స్పందించిన ఎంఎల్ఏ రాజగోపాల్‌రెడ్డి తన ఎస్‌డిఎఫ్ నిధుల నుండి తక్షణమే బోరుకు మోటర్ పంపుసెట్ ముంజూరు చేయడం జరిగింది. దీంతో అంగడిపేట గ్రామ ప్రజలు ఎంఎల్ఏ రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ చండూరు మున్సిపల్ పట్టణ అద్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్ యాదవ్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు ,మాజీ సర్పంచ్‌లు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్ధన్ , నల్లగంటి మల్లేశం పాల్గొన్నారు.




## రెడ్‌స్టార్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** కారల్ మార్క్స్ ,లెనిన్, స్టాలిన్, మావో, చారు మజుంధార్, కాను సన్యాల్ అమరవీరుల స్ఫూర్తితో వారి సాధన కోసం పోరాడాలని న్యాయవాది గుర్రం వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ పట్టణంలోని మున్సిపల్ పార్కు జయశంకర్ విగ్రహం వద్ద సిపిఎంఎల్ రెడ్ స్టార్ రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి జక్కుల నరసింహ మాట్లాడుతూ రెడ్ స్టార్ క్యాలెండరు అమర వీరుల స్మరించుకుంటూ ఈ దోపిడీ పాలకవర్గాలను పోరాటం ద్వారా కూలదోసి భూమి భుక్తి విముక్తి కొరకు మార్క్సిజం లేని నిజం మావో ఆలోచన విధానం సిద్ధాంతం వెలుగులో పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి జక్కుల నరసింహ టియుసిఐ జిల్లా నాయకులు ఎడ్ల భాస్కర్, జానపాడు,శ్రీరాములు,రుద్రయ్య ,సంజీవ ,సింగం యాదగిరి, బొల్లం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కిట్ల పంపిణీ అభినందనీయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రంజాన్ మాసంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పేద ముస్లింలకు పట్టణానికి చెందిన చర్మవ్యాదుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సహకారంతో ప్రముఖ సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్‌షేక్ శనివారం రంజాన్ కిట్లు అందచేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణి చేసిన ముస్తాక్ అహ్మద్‌ను అభినందించారు. తరంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరీసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యాసర్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సమస్యలను పరిష్కరించాలని అసంఘటితరంగ కార్మికులు ఆందోళనలకు సిద్ధం కాగా ప్రభుత్వం పోలీసులతో నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం పట్ల శనివారం పట్టణంలోని సాగర్‌రోడ్డులో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డిలు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఆందోళన చేసేందుకు వెళ్తున్న నాయకులను అరెస్ట్ చేయడం సరైందికాదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గుణగంటి రామచంద్ర, దానం గాలయ్య, వల్లపు రావు తదితరులు ఉన్నారు.

## చండూరు సిఐ ఆదిరెడ్డికి సన్మానం

**ప్రజాపక్షం/చండూరుః** ఇటీవల చండూరు సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఆదిరెడ్డిని శనివారం చండూరు మున్సిపాలిటీకి చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, దోటి వెంకటేష్ యాదవ్, కోడి గిరిబాబు , కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం , సంకోజు బ్రహ్మం , కారింగు రాంమూర్తి, గండూరి జనార్ధన్ , ఇరిగి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఎఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులు సిగ్గుచేటు



**ప్రజాపక్షం/దేవరకొండ:** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎటువంటి కార్యక్రమాలకు పిలుపునివ్వకపోయిన ప్రభుత్వానికి,పోలీసులకు తప్పుడు నివేదికలు ఇస్తూ శనివారం తమ సంఘం నాయకులను రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ అరెస్టు చేయిస్తున్న ఇంటెలిజెన్స్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో వివిధ మండలాల్లో తెల్లవారుజామున పార్టీ ఆఫీసులోకి, ఇళ్లలోకి చొరబడి ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమ అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగిందని వామపక్ష కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వాటి అనుబంధ ప్రజా సంఘాలు సమాజ హితాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర పాలకుల తీరును నిరసిస్తూ నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందని, రాజీలేని పోరాటాలు చేపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె కిరణ్, సిద్దార్థ్, వినయ్ తదితరులున్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** ఎలాంటి పిలుపులు లేకున్నా కూడా తెల్లవారుజామున ఏఐవైఎఫ్ నేతలను అరెస్టు చేయడం జరిగినది. ఈ సందర్భంగా వలిగొండ



మండల కేంద్రంలోని ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వంతో సానుభూతిగా ఉన్నా కూడా ఏఐవైఎఫ్ నాయకులను అరెస్టు చేయడం ఏమిటంటే ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అదే మాదిరిగా అక్రమ అరెస్టు చేయటం ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను అణిచివేసే ధోరణిలను అవలంబించడం మానుకోవాలని ప్రజా పాలనపై దృష్టి సారించి ప్రజా సమస్యలు తీర్చాలని అన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో రాష్ట్ర విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, కేవలం అత్యల్పంగా 7.5 శాతం నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకోవాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వైఖరిని నిరసిస్తూ శనివారం చలో అసెంబ్లీ కార్యక్రమానికి సిద్ధమవుతున్న స్థానిక ఎఐఎస్ఎఫ్ నాయకుల ముందస్తు అరెస్టు చేయడానికి ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సీతరాం తీవ్రంగా ఖండించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకులు చలో అసెంబ్లీకి తరలివెళ్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ట్రైనీ ఎస్ఐ గోపాల్‌రెడ్డి తన సిబ్బందితో ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టైన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి.శివ, మండల అధ్యక్షులు ఎస్‌కె ముస్తాఫా, కార్యదర్శి బుచ్చిబాబు, రుద్ర యశ్వంత్ తదితరులున్నారు.




# బెట్టింగ్‌లపై పటిష్టమైన నిఘా

## జిల్లా ఎస్పీ టి .శ్రీనివాస రావు



**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమ్ యాప్ లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లో బెట్టింగ్ కి పాల్పడిన, ఆన్ లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు హెచ్చరించారు. జిల్లాలో యువత ఆన్లైన్ బెట్టింగ్ కు వెళ్లకుండా ఉండాలనీ, అందుకు యువత తీసుకోవాల్సిన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది. ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపవ వల్ల చాలామంది ప్రజలె యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అని అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్ లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసి ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత, అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ప్రచారాన్ని చేయువద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్ లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.



# ఉపాధి కూలీలకు ఇబ్బందులు ఉండొద్దు

**ప్రజాపక్షం/ ఉండవల్లి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందని ఉండవల్లి మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పని చేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్లు అందజేయడం. చెట్లను పశు సంపద నుంచి కాపాడేందుకు ముల్లకంచతో చుట్టు ఏర్పాటు చేయడం. కూలీలకు సౌకర్యంగా చలివేంద్రం ఏర్పాటు చేసి దాహం తీర్చి చర్యలు తీసుకొని నట్లు వారు తెలిపారు. మండల కేంద్రంలోని సుమారు 500 మంది కూలీలు ఉపాధి పనులు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్ , జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

# తలకే గొడుగు

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** శ్రీశైలం పాదయాత్ర వెళ్లే ఓ భక్తుడు వినూత్నంగా ఆలోచన చేసి గొడుగును తలకే బిగించాడు. ఈ వింత దృశ్యం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం వెంకటాపురం స్టేజిలో గ్రామస్తులకు ఆ భక్తుడు కనిపించాడు.



# జోగులాంబను దర్శించుకున్న మంజునాథ స్వామి



**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి పాదయాత్రగా వెళ్లే కర్ణాటక భక్తులకు అలంపూర్‌లోని బాల బ్రమేశ్వర సమేత జోగులాంబ అమ్మవారి ఆలయంలో శనివారం నాడు ఇడుపునూర్ శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ మంజూనాథ్ స్వామి వారు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. శ్రీశైలం జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ శివాచార్య మహాస్వామి శ్రీశైలం కు వెళుతూ అలంపూరులోని బాల బ్రమేశ్వర జోగులాంబ దేవిని దర్శించుకుని అనంతరం ఇడుపునూర్ శ్రీ పీఠం మంజునాథ్ స్వామి వారి అన్నదాన కార్యక్రమాన్ని సందర్శించి మంజునాథ్ స్వామిని అభినందించారు. అనంతరం స్వామి వారు మాట్లాడుతూ దానాలన్నింటిలోనూ అన్నదానం మహాశ్రేష్టం (అన్నం పరబ్రహ్మ స్వరూపమని అంటారు) అందువలన అటువంటి దానిని వృధా చేయకూడదు. దానంగా ఎవరైనా ఏదైనా ఇస్తే, ఇంకా ఇస్తే బాగుండును అనిపిస్తుంది కాని అదే అన్నం దానంగా ఇస్తే ఎంత వరకు కావాలో అంతే మనము తినగాలుగుతాం కాబట్టి అన్నదానం శ్రేష్టమన్నారు. అనంతరం మంజునాథ్ స్వామి మాట్లాడుతూ అన్ని దానాలకంటే అన్నదానం మహా దానమన్నారు. గత ఆరు సంవత్సరాలుగా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్‌ల తనిఖీలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి వార్షిక పరీక్షా కేంద్రాలను శనివారం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేశారు. మిర్యాలగూడలోని పరీక్షా కేంద్రాల్లో 2737 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 2730 మంది హాజరై ఏడుగురు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపివో సైదానాయక్, తహసీల్దార్ సైదులు, ఎస్ఐ సైదయ్య, ఎంఈవో లావూరి సైదులు పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు కనీస సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బందికి సూచనలు చేశారు.

# పలువురికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మండలంలో ఇటీవల అనారోగ్యం పాలై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పలువురుని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం పరామర్శించారు. బెండల్ పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు వంగాల సైదులు, బాకిగూడెం గ్రామానికి చెందిన వంగాల పాపమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను, వంగల ఎల్లమ్మ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా,నల్లోని గూడెం గ్రామానికి చెందిన సామ శంకర్ రెడ్డి అనారోగ్యంతో మరణించటంతో కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. వారి వెంట మాజీ చెర్వుగట్టు మాజీ ఛైర్మన్ మేకల రాజి రెడ్డి, మండల అధ్యక్షులు బై రెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ యానాల కృష్ణా రెడ్డి,మాజీ సర్పంచ్ ఏడుమ శేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు వంగల రామదాసు, సామ సురేందర్ రెడ్డి,జలందర్, రాంబాబు, ఐలయ్య, ఎల్లా రెడ్డి, రాంరెడ్డి, రగుపతి రెడ్డి,జానీ పాల్గొన్నారు.

# ఈద్గాలో పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో భువనగిరి పట్టణానికి చెందిన ఈద్గాలో ఒక స్టోర్ రూమ్, బోరు మోటారు, వజూ ఖానా కట్టడానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేసి పనులు ప్రారంబించారు. ఎన్నో సంవత్సరాల నుండి ఈద్గాలో ముస్లిం పడుతున్న కష్టాలను చూసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి రూ.10 లక్షలతో ఈద్గాలో పనులు ప్రారంభించారు. వారి బాధను అర్థం చేసుకొని సమస్య పరిష్కారానికి కృషిచేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి భువనగిరి పట్టణ ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశం, మాజీ కౌన్సిలర్ నజీమా సలావుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి మజార్, వక్ బోర్డ్ మెంబర్ షరీఫ్, అడ్వకేట్ రహీం, అడ్వకేట్ నిహాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలియాస్, పూర పాలక అధికారులు పాల్గొన్నారు.

# బీచుపల్లి దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** బీచుపల్లి ఆంజనేయులు స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులను పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు డిఆర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

